క్లుప్తంగా

పసిపాప వైద్యానికి ఆర్థికసాయం అందజేత



నాగరాజు కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న దాత

మోతె : మండల పరిధిలోని హుస్సేన్‌బాద్ గ్రామానికి చెందిన శాగంటి నాగరాజు– ఆమని దంపతుల 11 నెలల పాప అస్తమాతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో శాగంటి నాగరాజు స్నేహితులు, మదర్ థెరిస్సా ఫౌండేషన్ సభ్యులు ఎస్‌కే జానిభాయ్, కీత వీరబాబులు రూ. 14,000 విరాళాలు సేకరించి సోమవారం ఆ నగదును పాప వైద్యం నిమిత్తం అందజేసి అండగా నిలిచారు. పాప ఆరోగ్యం కాపాడటానికి ముందుకొచ్చిన దాతలకు నాగరాజు– ఆమని దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

మిట్స్ కళాశాలలో ఫార్మసిస్ట్ డే వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న కరస్పాండెంట్ ప్రీతిరెడ్డి, ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు

చిలుకూరు : మండల పరిధిలోని మిట్స్ మహిళా ఫార్మసీ కళాశాలలో సోమవారం ఫార్మసిస్ట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి మాట్లాడుతూ నేటి ప్రపంచంలో ఫార్మసీ విద్యకు చాలా విలువ, ప్రాధాన్యం ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి సమాజ ఆరోగ్య మెరుగుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ భద్రంరాజు రాము, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జానకిరాములు

మఠంపల్లి : మండలంలోని ఆయకట్టు, చివరి ఆయకట్టు ప్రాంతాల రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టేలా వ్యవసాయ, ఉపాధి హామీ పథకం అధికారులు దృష్టి సారించాలని ఎంపీడీఓ మామిడి జానకిరాములు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యానవన శాఖపై వ్యవసాయ, ఉపాధి శాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఏపీఓ ఉమాదేవి, ఏఈఓ భవన్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బౌల్స్ పంపిణీ



విద్యార్థులకు బౌల్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ల, బోజ్యాతండా, పాతదొనబండతండాలో గల ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సోమవారం ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో రాగిజావా తాగేందుకుగాను బౌల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు, హెచ్‌ఎంలు వెంకటరామ్, శ్రీనివాసరెడ్డి, సొసైటీ సభ్యులు రవీందర్, శ్రీను, రాజశేఖర్‌రెడ్డి, దస్తగిరి తదితరులు ఉన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ.. 24 మందిపై కేసులు నమోదు

హుజూర్‌నగర్ (చింతలపాలెం): పొలం గెట్టు విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో పలువురికి గాయాలు కాగా.. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు 24మందిపై కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలపాలెం మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన జి. చందర్‌రావు, జి. హుస్సేన్‌కు పొలం గెట్టు విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఇది కాస్త ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన 8 మందికి గాయాలయ్యాయి. గాయలైన వారిని హాస్పిటల్‌కు తరలించారు. ఇరువర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 24 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరీష్‌రెడ్డి తెలిపారు

రామాలయానికి గేటు ఏర్పాటు

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని రామాలయానికి నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు ఉప్పల లక్ష్మారెడ్డి సౌజన్యంతో రూ.12వేల విలువ గల గేటును ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డీసీ బట్టు మధు, జిలకర రామస్వామి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకర క్రాంతికుమార్, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, రంగారెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

గణపయ్యకు ఘనమైన పూజలు

- వినాయక మండపాల వద్ద అన్నదానం చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు

కోదాడరూరల్ : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు శెట్టి విజయ్‌భాస్కర్– రమాదేవి దంపతులు పులిహోర, తదితర ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, 21వ వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతిశ్రీనివాస్, కమిటీ సభ్యులు పిన్ని సత్యమూర్తి, శ్రీనివాసరావు, గద్దె మురళి, రెడపంగు రమేష్, బండి సాయి, మాధవరావు, ధనుంజయ్, అశోక్, నరేష్‌రెడ్డి ఉన్నారు.

ఆర్‌కె కాంప్లెక్స్‌లో..

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో గల ఆర్‌కె కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, కౌన్సిలర్లు ఎస్‌కె బాషా, అలక సరితసైదిరెడ్డి, లలిత, నాగవేణి, చిన వెంకట్‌రెడ్డి, ప్రకాశ్, నాగయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, వీరయ్య తదితరులు ఉన్నారు.

శ్రీలక్ష్మి గణేష్ యూత్ ఆధ్వర్యంలో..

మునగాల : మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం శ్రీలక్ష్మి గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ పి.లోకేష్



నేరేడుచర్ల : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి

ప్రారంభించారు. సుమారు రెండు వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, అజయ్‌కుమార్, సీతారాములు, కృష్ణ, సర్పంచ్ ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గారకుంటతండాలో..

గరిడేపల్లి : మండలంలోని గారకుంటతండాలో ఏర్పాటు చేసిన వినాయక మండలం వద్ద సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని గరిడేపల్లి ఎస్ఐ వెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా లచ్చుతండా, కట్టకొమ్ముతండాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న ప్రారంభించారు.

కాగితరామచంద్రాపురంలో..

నడిగూడెం : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో వినాయకుని మండలం వద్ద తీరొక్క రంగులు,



గరిడేపల్లి : గారకుంటతండాలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డి



మునగాల : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ లోకేష్

దీపాలతో వేసిన ముగ్గు ఆకట్టుకుంది. ముగ్గు చుట్టూ మహిళలు బతుకమ్మ ఆడి పాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో..

మోతె : మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో సోమవారం గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ పొదిళ్ల ప్రదీప్, సర్పంచ్ గుండాల గంగులు, ఎంపీటీసీ మద్ది మధుసుదన్‌రెడ్డి, గుండాల సైదులు, బొర్రాజు మల్లయ్య, పాలకూరి సైదులు, యల్లాచారి, భక్తులు పాల్గొన్నారు.

హనుమంతులగూడెంలో..

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా మఠంపల్లిలోని ఆర్యవైశ్య గణేష్ మండపంలో కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మట్టపల్లిలోని కృష్ణానదిలో గణనాథుల నిమజ్జనాలు కొనసాగాయి.



కోదాడరూరల్ : ప్రసాదాలు పంపిణీ చేస్తున్న విజయ్‌భాస్కర్– రమాదేవి దంపతులు, జెడ్పీటీసీ



మఠంపల్లి : హనుమంతులగూడెంలో అన్నదానం చేస్తున్న నాయకులు, కమిటీ సభ్యులు

పల్లె దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె : పల్లె దవాఖానాల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖానాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు పల్లె దవాఖానాలు నిర్మించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హర్షవర్ధన్, సర్పంచ్ నూకల సావిత్రమ్మ, మాజీ జెడ్పీటీసీ మాత్యనాయక్, ఆరోగ్య సిబ్బంది, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు శీలం సైదులు, కొండపల్లి వెంకటరెడ్డి, నూకల శ్రీనివాసరెడ్డి, కాంపాటి వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రభుత్వ వైద్యశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు వేణుగోపాలపురంలలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖానాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం పల్లెల్లో పల్లె దవాఖానాలు, పట్టణాల్లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్.కళ్యాణ్‌చక్రవర్తి, త్రిపురవరం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, యూనియన్ నాయకుడు యాతాకుల మధుబాబు, వైద్యులు సీహెచ్.హరినాథ్, ఆదిత్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

మోతె : పేదలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని



నడిగూడెం : పల్లె దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మోతె : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో లబ్ధిదారులకు షాదిముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలో 20 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 51 మందికి షాదీముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఆపదలో ఉండి వైద్య చికిత్స చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ పథకం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

పటేల్ రమేష్‌రెడ్డికి టికెట్ ఇవ్వాలని వినతి

హుజూర్‌నగర్ : జాతీయ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యుడు, ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సూర్యాపేట కాంగ్రెస్ ముఖ్య నాయకులు సోమవారం హుజూర్‌నగర్‌లోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థిగా పటేల్ రమేష్‌రెడ్డికి టికెట్ కేటాయించాలని ఉత్తమ్‌ను కోరారు. టికెట్ ఇస్తే రమేష్ రెడ్డిని 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని చెప్పి వినతిపత్రం అందజేశారు.



ఎంపీ ఉత్తమ్‌కు వినతిపత్రం ఇస్తున్న సూర్యాపేట కాంగ్రెస్ ముఖ్య నాయకులు

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వాలి

గరిడేపల్లి : వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేసి ఎండుతున్న పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు ఇస్తున్నామని పదే పదే చెప్తున్నారని కానీ, కనీసం ఐదారు గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఒకవైపు ఎడమ కాలువకు నీటి విడుదల కాక మరోవైపు బోర్లు, బావుల ద్వారా పంటలకు నీటిని సరఫరా చేసేందుకు కరెంటు సరిపోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



విద్యుత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, కడియాల అప్పయ్య, అంజిరెడ్డి, అంబటి సత్యనారాయణ, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, సోమయ్య, నబి సాహెబ్, పవన్, గోపి తదితరులు ఉన్నారు.

రోడ్లు నిర్మించాలని ధర్నా

నడిగూడెం : మండల పరిధిలోని పలు గ్రామాల్లో రోడ్లు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని వేణుగోపాలపురం నుంచి వీరాంజనేయనగర్‌కు వెళ్లే రహదారిపై నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి వైన్స్‌ల నిర్వహణపై ఉన్న శ్రద్ధ రహదారుల నిర్మాణంపై లేదని ఆరోపించారు. తక్షణమే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలపురం, బృందావనపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు వేల్పుల సోమయ్య, బొడ్డు గోవర్ధన్, చిరంజీవి, ప్రవీణ్, రమేష్, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎమ్మెల్యే సైదిరెడ్డి రెండవ సారి గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో పట్టణ బూత్ కమిటీలతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఎమ్మెల్యే గెలుపులో భాగస్వాములు అవుతారని, గతంలో కన్నా మెజారిటీ ఎక్కువగా వస్తుందన్నారు. సమావేశంలో పట్టణ ఎన్నికల పరిశీలకులు గుండ బ్రహ్మారెడ్డి, కుక్కడపు గురవయ్య, షేక్ ఇమ్రాన్, కర్నాటి రామ లింగారెడ్డి, నాయకులు డాక్టర్ కెఎల్‌ఎన్ రెడ్డి, హరిబాబు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జక్కుల నాగేశ్వరరావు, అమర్‌గౌడ్, దొంతిరెడ్డి పద్మా, కౌన్సిలర్లు, యువజన నాయకులు, బూత్ కమిటీల సభ్యులు, మహిళా కమిటీల నాయకులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ



పతకాలను చూపుతున్న విద్యార్థులు, ఇన్‌స్ట్రక్టర్స్

కోదాడరూరల్: హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన 21వ నేషనల్ కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో కోదాడ పట్టణం శ్రీమన్నారాయణ కాలనీలోని స్టూడెంట్స్ కోఫోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అండర్–10 విభాగంలో సహస్ర గోల్డ్ మెడల్, అండర్–12 విభాగంలో తీర్థ ద్వితీయ బహుమతి, బాలుర విభాగంలో అండర్–10లో సీహెచ్. నాగరుద్ర గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలంగాణ కోఫోకాన్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఆర్. మాధవి సోమవారం తెలిపారు. వీరు షీటీం స్టేట్ ఇన్‌చార్జి రుద్రమదేవి, మార్షల్ ఆర్ట్స్ చీఫ్ లక్ష్మి చేతులమీదగా పతకాలు అందుకున్నట్లు ఆమె తెలిపారు.

చెరువులు, కుంటల కబ్జాను అరికట్టాలి

హుజూర్‌నగర్ : జిల్లాలో మత్స్య సంపదకు ఆలవాలమైన చెరువులు, కుంటల కబ్జాను అరికట్టాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. ఈమేరకు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అనేక మండలాల్లో చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నాయని, వాటిని వెంటనే గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. మత్స్య కార్మిక సొసైటీలు స్వతంత్రంగా వృత్తి వ్యాపారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని కోరారు. మత్స్య వృత్తిలో అకస్మాత్తుగా ప్రమాదంతో మరణించిన మత్స్యకారుల కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, మత్స్యకారులకు వెల్ఫేర్



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న శీలం శ్రీను

బోర్డు కార్డు ఇవ్వాలని, సొసైటీలకు చేప పిల్లలు కాకుండా నగదు అకౌంట్ ద్వారా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం.శేఖర్, పి.హుస్సేన్, పి. శ్రీను, పి.వెంకటి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మఠంపల్లి : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరుగు పిచ్చయ్య, సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు కోరారు. సోమవారం మండలంలోని యాతవాకిళ్లలో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోలాహలం కృష్ణంరాజు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మచ్చ వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్యయాదవ్, ప్రకాష్, శ్రీను,



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

కాశయ్య, వెంకటరాజు, సైదులు, నాగులు, లచ్చయ్య, శ్రీరాములు, బాలనాగయ్య, సైదులు, మస్తాన్, శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులు, మానసిక వికలాంగులకు సోమవారం మండలంలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన రేఖ కోటయ్య –సావిత్రమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, సిబ్బంది పూలమ్మ, సరస్వతి, దాతల బంధువులు పాల్గొన్నారు.

మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం

గరిడేపల్లి : మహిళా బిల్లును తాము స్వాగతిస్తున్నామని, బిల్లు ఆమోదం పొందడం హర్షనీయమని మాల మహానాడు అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జంగం అఖిలానాగరాజు అన్నారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో మహిళా నాయకులు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

మఠంపల్లి : త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండలంలోని పెదవీడు, గుర్రంబోడుతండా, సుల్తాన్‌పూర్‌తండా, అవిరేణికుంటతండా తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం మండల ఎంపీఓ (సెక్టోరల్ అధికారి) ఆంజనేయులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల్లో తాగునీరు, రహదారి సౌకర్యం, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్, రవి తదితరులు ఉన్నారు.



పెదవీడులో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీఓ ఆంజనేయులు

దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి



దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆర్‌ఎస్‌ఎస్ నేత దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాళ్ చిత్రపటానికి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జి.సతీష్, డి.రామరాజు, ఉమామహేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : మధ్యాహ్నం భోజనం ఏజెన్సీల సమ్మెను జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకురాలు చప్పుడి సావిత్రి అన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి చేయనున్న సమ్మె నోటీస్‌ను సోమవారం హుజూర్‌నగర్‌లోని ఎంఈఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగమ్మ, సంధ్య, సైదమ్మ, జయ, నాగమణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన



మాట్లాడుతున్న హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్ : స్వచ్ఛత హీ సేవలో భాగంగా సోమవారం పట్టణంలోని కృష్ణవేణి స్కూల్‌లో తడి, పొడి చెత్త వేరు చేయుట, కంపోస్ట్ ఎరువు తయారు చేయుటపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై విద్యార్థులతో మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాజశేఖర్, వార్డ్ ఆఫీసర్లు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్వానంగా లింకు రోడ్లు

- వానొస్తే చిత్తడిగా మారుతున్న దారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- బీటీ రోడ్లు వేయాలని వేడుకోలు
- పట్టించుకోని అధికారులు

మఠంపల్లి : మండలంలోని పలు గ్రామాల లింకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఆయా రోడ్లకు ఏళ్ల తరబడి బీటీ వేయకపోడంతో కొద్దిపాటి వర్షానికి గుంతలమయంగా మారుతున్నాయి. అదేవిధంగా గ్రామాల్లో అంతర్గత రోడ్లు సైతం బురదమయంగా మారాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పెదవీడు నుంచి 2 కిమీ దూరం గల అవిరేణికుంటతండాకు వెళ్లే రోడ్డు, అవిరేణికుంట తండా నుంచి 1కిమీ దూరం మఠంపల్లి వెళ్లే రోడ్డు, పాతదొనబండతండా నుంచి తుమ్మలతండాకు వెళ్లే 2కిమీ గల రోడ్డు, కొత్త తండా నుంచి జామ్లాతండాకు వెళ్లే 1కిమీ రోడ్డు అదేవిధంగా కామంచికుంటతండా నుంచి వరదాపురంనకు వెళ్లే 2కిమీ రోడ్డు, అల్లీపురం నుంచి దొనబండతండాకు వెళ్లే 2కిమీ రోడ్డు గుంతలమయంగా తయారయ్యాయి. ఆయా రోడ్లపై ప్రతినిత్యం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులు, రైతులు, విద్యార్థులు



బురదమయంగా పెదవీడు నుంచి అవిరేణికుంటతండాకు వెళ్లే రోడ్డు

ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్లను బీటీరోడ్లుగా మార్చాలని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు అనేకసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం కావడం లేదని వారు అంటున్నారు. ముఖ్యంగా రాత్రి పూట ప్రయాణం ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు. రోడ్లు ఇలా ఉండటంతో ఆర్టీసీ బస్సులు రావడం లేదని దీంతో ఆటోలు, బైకులపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన బీటీ రోడ్లుగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బీటీ రోడ్లుగా మార్చాలి



“మండలంలో అంతర్గత, లింకు రోడ్లు వేసి దశాబ్దాలు అవుతోంది. రోడ్ల విషయమై అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. గ్రామాలు, తండాల మధ్య కేవలం 1 నుంచి 2, 3, కిలోమీటర్ల దూరమే ఉంటుంది. కావున అధికారులు స్పందించి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలి.

– కోళ్లపూడి జోజి, సర్పంచ్, అల్లీపురం

ప్రాణసంకటంగా ప్రయాణం



“మండలంలో గుంతలమయంగా మారిన రోడ్లపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. రాత్రిపూట ఈ రోడ్లపై వాహనాలు అదుపు తప్పి అనేకసార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి బీటీ రోడ్లు వేయాలి.

– శౌరీనాయక్, ఎంపీటీసీ, భీల్యానాయక్‌తండా